క్లుప్తంగా

నేటి నుంచి ఛోఖామేళా మహోత్సవాలు

నారాయణఖేడ్: పట్టణంలోని దత్తాత్రేయ ఆశ్రమంలో సోమవారం నుంచి బుధవారం వరకు శ్రీసంత్ ఛోఖామేళా 686 సమాధి మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఖేడ్ నియోజకవర్గంలోని వారికార్ భక్తులు తెలిపారు. మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాజేంద్రమహరాజ్, మంగళవారం వామన్‌రావు మహారాజ్‌చే కీర్తనలు, బుధవారం దిండి శోభాయాత్ర, అంబాదాస్ మహారాజ్‌చే ఛోఖామేళా సమాధి ఉత్సవ కీర్తన, మహా ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డీసీసీబీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



డీసీసీబీ సేవలపై అవగాహన కల్పిస్తున్న బ్యాంకు మేనేజర్ మమత

రాయికోడ్(అందోల్): జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాయికోడ్ బ్రాంచ్ మేనేజర్ మమత డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దప్ప పాటిల్, సొసైటీ చైర్మన్ నాగిశెట్టి అన్నారు. మండల పరిధిలోని నల్లంపల్లి గ్రామంలోని డీసీసీబీలో నూతనంగా ప్రారంభించిన సహకార బచ్‌పన్ భరోసా డిపాజిట్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల లోపు వయసున్న పిల్లలకు వర్తించే బచ్‌పన్ భరోసా డిపాజిట్ పథకంలో అధిక వడ్డీ లభిస్తుందని, తద్వారా పిల్లల భవిష్యత్‌కు భద్రత ఉంటుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ బీఎం, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ రఫీక్‌ఉన్నీసా అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలోని బుగుడాలగల్లి ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా కొనసాగుతున్న పనులను ఆమె పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీఓ వెంకటరాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



పాదయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని విద్యుత్‌నగర్, ఎన్‌జీవోస్ కాలనీల్లో హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నగర సంకీర్తనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు, కీర్తనలు ఆలపిస్తూ పాదయాత్ర చేపట్టారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన నగర సంకీర్తన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతి ఆదివారం అధికసంఖ్యలో భక్తులు నగర సంకీర్తనలో పాల్గొని దైవ నామ స్మరణ చేస్తున్నారు.

అమ్మవారికి పూజలు



చాముండేశ్వరి అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేశారు.



పటాన్‌చెరు/పటాన్‌చెరు టౌన్: అమరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు



పటాన్‌చెరు టౌన్: ముత్తంగిలో..



సంగారెడ్డి: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న చింతా ప్రభాకర్

అంబరాన్నంటిన సంబురాలు

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వివిధ పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేశారు. పలువురు వక్తలు నాటి తెలంగాణ ఉద్యమ ఘట్టాలను వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు ఘన నివాళులర్పించారు.



జహీరాబాద్: జాతీయ పతాకం ఎగురవేస్తున్న ఎంపీపీ గిరిధర్‌రెడ్డి



ఝరాసంగంలో జెండా ఎగురవేస్తున్న అధికారులు



సంగారెడ్డి: ఆర్డీఓ కార్యాలయంలో..



పటాన్‌చెరు/పటాన్‌చెరు టౌన్: అమీన్‌పూర్‌లో..



జిన్నారం: బొల్లారంలో సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



సంగారెడ్డి: జెడ్పీ కార్యాలయంలో..



రామచంద్రాపురంలో..



నారాయణఖేడ్‌లో..



హత్నూర: ఉద్యమకారులను సన్మానిస్తున్న ఎంపీపీ నర్సింహులు



కంది: మండల పరిషత్ కార్యాలయం వద్ద..



రాయికోడ్‌లో..



కల్హేర్: బోక్కస్‌గాంలో..



జహీరాబాద్ టౌన్: జెండా ఎగురవేస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జనార్దన్



సదాశివపేట పోలీస్‌స్టేషన్ వద్ద...



సదాశివపేట: జాతీయ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ



1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' ఆత్మీయ సమ్మేళనం

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో 1987–88 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఝరాసంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. 36 సంవత్సరాల తర్వాత అందరం ఒకేచోట కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.



బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ అందజేస్తున్న ఆవుల రాజిరెడ్డి, నాయకులు

ఎల్‌ఓసీ అందజేత

నర్సాపూర్: పేదలకు అత్యవసర వైద్యం అందించేందుకు ఎల్‌ఓసీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. కౌడిపల్లి మండలం ఎర్రతండాకు చెందిన బాధితుడు రిత్విక్‌కు రెండున్నర లక్షల రూపాయల ఎల్‌ఓసీని అందజేశారు. అతను అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రభుత్వం నుంచి వైద్యం కోసం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, పార్టీ నాయకులు సుహాసినిరెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



నృత్యం చేస్తున్న చిన్నారులు

ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు

జహీరాబాద్ టౌన్: వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాజు డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. 30 రోజుల పాటు కొనసాగిన ఈ శిబిరంలో డ్యాన్సింగ్, డ్రాయింగ్, క్రాఫ్ట్, యోగా, క్యారం, అబాకస్, ఇండోర్ గేమ్స్, చెస్, సంగీతం తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఆదివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు రాజు మాస్టర్, శిక్షకులు ఇత్తార్ రాణి, సంగీత, సుజాత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో మోస్తరు వర్షం



జహీరాబాద్‌లో కురుస్తున్న వర్షం

జహీరాబాద్/జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత పక్షం రోజులుగా ఎండలు దంచికొట్టడంతో తీవ్ర ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన జనం వర్షంతో ఊరట చెందారు. మృగశిరకార్తె రాక దగ్గరలో ఉండడంతో ఇక నుంచి వాతావరణం చల్లబడుతుందని, ఉక్కపోత కష్టాలు తీరుతాయని పలువురు పేర్కొంటున్నారు. ఈదురు గాలుల కారణంగా మామిడి పంటకు కొంత నష్టం వాటిల్లింది.

మునిపల్లి మండల పరిధిలో...

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని తాటిపల్లి, బుదేరా, హైద్లాపూర్, మునిపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం వర్షం కురిసింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'సంబరాలకు మల్‌చల్మ పీఏసీఎస్ దూరం'

జహీరాబాద్: మండల పరిధిలోని మల్‌చల్మ పీఏసీఎస్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్స వేడుకలను నిర్వహించలేదు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటుంటే పీఏసీఎస్‌లో వేడుకలు నిర్వహించలేదని, ఈ విషయాన్ని సంబంధిత అధికారులను అడిగే ప్రయత్నం చేస్తే అందుబాటులోకి రాలేదని పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఇమాం పటేల్ అసహనం వ్యక్తం చేశారు. వేడుకల విషయంలో అధికారులు పట్టించుకోకపోవడం తగదని వాపోయారు.

ఐలమ్మకు నివాళి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆదివారం రజక సంఘం నాయకులు, సభ్యులు నివాళులు అర్పించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రజక సంఘం సభ్యులు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు.

జొన్నల కొనుగోళ్లు పూర్తి చేయండి

అందోల్ ఆర్డీఓ పాండు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ పాండు

వట్‌పల్లి(అందోల్): గడువులోపు జొన్నల కొనుగోళ్లు పూర్తి చేయాలని అందోల్ ఆర్డీఓ పాండు అన్నారు. మండల పరిధిలోని ఖాదిరాబాద్, దేవునూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కేంద్రాన్ని ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రానికి ధాన్యం తీసుకురాగా ఇంకా తూకం కాకుండా మిగిలిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు టోకెన్లను అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. జొన్నల కొనుగోళ్లకు సోమవారం గడువు తేదీ ఆఖరు కావడంతో కొనుగోళ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దారు శంభిరెడ్డి, ఏఓ మహేష్‌చౌహాన్, ఏఈఓలు మౌనిక, పరిమళ, పీఏసీఎస్ సీఈఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన



జిన్నారంలో..

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం తహశీల్దార్ గంగాభవానీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు తీరును సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



చెత్తాచెదారంతో నిండిపోయిన మురుగు కాలువ

కాలువ ఇలా.. మురుగు వెళ్లేదెలా?

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ప్రధాన నాలాల్లోని మురుగును తొలగించకపోవడంతో చెత్తాచెదారంతో పేరుకుపోతోంది. పట్టణంలో.ని ప్రధాన రహదారి నుంచి ఆర్యనగర్, గడి ప్రాంతాల గుండా కిలోమీటర్ దూరంలో ప్రధాన మురుగు కాలువ ఉంది. పట్టణంలోని మురుగునీరు ఈ నాలా గుండా వెళ్తోంది. పేరుపోయిన చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలో నిండిపోవడంతో దుర్వాసన వస్తోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ విజయంపై హర్షం

శివ్వంపేట(నర్సాపూర్): మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు పట్ల ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి బీఆర్‌ఎస్ పటిష్టంగా ఉందన్నారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయమే అందుకు నిదర్శనమన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.